# ఇంటి ముందు పార్క్ చేసిన బైకులు దగ్ధం

**వెల్దుర్తి, జనవరి 24, ప్రభాతవార్త:**
తమ ఇంటి ముందు పార్క్ చేసుకున్న నాలుగు బైకులను గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేసిన సంఘటన మండలంలోని కుకునూరులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం ఎలా ఉన్నాయి. అతని కొడుకు భానుకు చెందిన రెండు బైకులను, తలారి బిక్షపతికి చెందిన ఒక బైకును దగ్ధం చేయగా, మరో బైక్ పాక్షికంగా దగ్ధమైంది. ఇందులో రెండు బైకులు పూర్తిగా దగ్ధం కాగా, మరో రెండు బైకులు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గతంలో గ్రామంలో ఇలాంటి సంఘటనలు చేసుకోవడంతో శుక్రవారం జరిగిన సంఘటనతో గ్రామంలో గ్రామస్థులు భయభ్రాంతులవుతున్నారు. బైక్‌లను దగ్ధం చేస్తున్నవారిని స్థానిక పోలీసులు పట్టుకొని, చట్టపరమైన చర్యలు తీసు కోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి

**పాపన్నపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోయిని సత్య నారాయణ(43) బతుకుతెరువు కోసం కుటుంబంతో కలసి హైదరాబాద్‌లో ఉంటూ, కూలీ పనులు చేసుకుంటున్నారు. కాగా, మూడురోజుల క్రితం కుమార్తె సీమంతం కోసం గ్రామానికి వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సత్యనారాయణ కాలకృత్యాల కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు. గ్రామ శివారులోని చెరువు వద్ద సత్యనారాయణ చెప్పులు కనిపించగా అనుమానంతో చెరువులో గాలించారు. చెరువులో సత్యనారాయణ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

# అధికారులు మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ -ఎంపిడివో కార్యాలయం పరిశీలన, పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ**



ఎంపిడివో కార్యాలయాన్ని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు



రికార్డులరు పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**నర్సాపూర్, జనవరి 24, ప్రభాతవార్త:**
ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు. శనివారం నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియకు ఎంపిడివో కార్యాలయంలో ఆర్డీఓ మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో మధులత, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లుచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నుంచి పూర్తి అయ్యేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధన, నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మునిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ మహిపాల్‌రెడ్డి, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ మధులత, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్...**
శనివారం మండలపరిధి రెడ్డిపల్లి పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి లోని రక్తపరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్‌పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్‌ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్‌కు ఎంతమంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటి దాకా ఎన్ని చేశారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ, హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి



రంగనాథస్వామిని దర్శించుకుంటున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
అందోలులోని ప్రముఖ పుణ్యక్షేత్రం భూనీలాసమేత శ్రీగోదారంగనాథస్వామి కళ్యాణోత్సవంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన కళ్యాణోత్సవానికి ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు. కాగా కళ్యాణోత్సవంలో పాల్గొనడానికి విచ్చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆలయం ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రిసమక్షంలో ఘనంగా కళ్యాణోత్సవం నిర్వహించటంతోపాటు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి అందోలుతోపాటు సమీప గ్రామాల ప్రజలు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. సామాన్య భక్తులతో కలసి మంత్రి దామోదర్ రాజనర్సింహ కళ్యాణోత్సవాన్ని తిలకించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సురేందర్‌గౌడ్, ఎస్.క్రిష్ణారెడ్డి, చిట్టిబాబు, రామక్రిష్ణ, ప్రవీన్, ప్రదీప్‌గౌడ్, మున్నూరు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**-ఎజిపి డి.శ్రీధర్‌రెడ్డి, న్యాయవాది సిహెచ్.స్వరూపరాణి, లోక్‌అదాలత్ బెంచ్‌మెంబర్ ఎస్.మధుశ్రీశర్మ**




న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాదులు

**నర్సాపూర్, జనవరి 24, ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగ హక్కులపై విద్యార్థులకు అవగాహన ఉండాలని అదేవిధంగా విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతశిఖరాలకు ఎదగాలని నర్సాపూర్ కోర్టు ఎజిపి డి.శ్రీధర్‌రెడ్డి, మండల్ లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపారాణి, లోక్‌అదాలత్ బెంచ్‌మెంబర్ మధుశ్రీశర్మలు అన్నారు. జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ న్యాయమూర్తి ఎం.హేమలత ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నారాయణపూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని గురుకుల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి ప్రారంభించి ఆహ్వానం పలకగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి.శ్రీధర్‌రెడ్డి, సిహెచ్.స్వరూపరాణి, ఎస్.మధుశ్రీశర్మలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు జాతీయ బాలికల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, న్యాయవాది సాయిరాం, అధ్యాపకులు, లీగల్‌సర్వీస్ సిబ్బంది టి.అరుణ, డా.వై. శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

**వార్త ప్రభావం**

## మురుగుకాల్వలు పరిశుభ్రం-పిచ్చిమొక్కల తొలగింపు

**-వార్త కథనానికి స్పందించిన పంచాయతీ పాలకవర్గం**



మురుగు కాల్వలను, పిచ్చి మొక్కలను తొలగిస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది

**న్యాల్‌కల్, జనవరి 24, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో పేరుకుపోయిన మురుగు కాల్వలను పరిశుభ్రం చేయించి రోడ్డుకు ఇరువైపులగల పిచ్చి మొక్కలను తొలగించారు. ఈనెల11న పేరుకు మండల కేంద్రం-పరిసరాలన్నీ అపరిశుభ్రం, కొత్త పంచాయతీ పాలకులు పట్టించుకోరా? అనేశీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి పరిసరాలన్నింటిని శుక్రవారం పరిశుభ్రం చేయించారు. మురుగుకాల్వలను పారిశుధ్య కార్మికులు శుభ్రంచేయడంతో ముక్కుపుటాలదిరేలా ఉన్న దుర్గంధం దూరమైపోయింది. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చిమొక్కల తొలగింపుతో పరిసరాలు శుభ్రంగా కనపడుతున్నాయి. గ్రామసర్పంచి జ్యోతిప్రవీణ్, ఉపసర్పంచి సరోజఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డిలు దగ్గరుండి గ్రామం పరిశుభ్రంగా మారేలా చర్యలు తీసుకున్నారు. సమస్యలను వెలుగులోకి తెచ్చి పంచాయతీ పాలకులు పట్టించుకునేలా వార్త కథనాన్ని ప్రచురించిన ప్రభాతవార్తను గ్రామస్థులు అభినందించారు.

## అక్రమ నిర్మాణాలు ఆపండి



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**మెదక్‌జిల్లా, జనవరి 24, ప్రభాతవార్త:**
ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని మండల పరిధి కామారం గ్రామస్థులు నిరసన వ్యక్తంచేశారు. కామారం గ్రామశివారులోని ఓపరిశ్రమ యాజమాన్యం కుంట శిఖం భూమిని అక్రమంగా పట్టాచేసుకొని అందులో నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్థులు ఆరోపించారు. ఎన్నిసార్లు విన్నవించుకున్నా, అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్మాణాలను ఆపివేసి పరిశ్రమపై చర్యలు తీసకోవాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు డిమాండ్‌చేశారు. పాల్గొన్నవారిలో మాజీ సర్పంచి పూలపల్లి యాదగిరియాదవ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు

**-జిల్లా కలెక్టర్ కె.హైమావతి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనలకు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం సంబంధిత అధికారులు, ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించి రానున్న రంజాన్ మాస ఏర్పాట్లపై చర్చించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వరకు రంజాన్ మాసం కలదని తెలిపారు. రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైన మాసం అని, ఈ మాసంలో ముస్లింలు నిష్ఠగా ఉపవాసాలు చేసి నమాజు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ముస్లింలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మున్సిపాలిటీలు, గ్రామాలలోగల మసీదులు, ఈద్గాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు చెడిపోయిన అప్రోచ్ రోడ్లను సరిచేయాలన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. గ్యాస్ సిలిండర్‌లకు కొరత లేకుండా చూడాలన్నారు. వీధి కుక్కలు ఎక్కడ పడితే అక్కడ సంచరించకుండా వాటిని షెల్టర్ హోంలకు తరలించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో రంజాన్ ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు డిసిపి కుశాల్కర్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజమ్మ, ఆర్డీవో సదానందం, జిల్లా పౌరసరఫరాల అధికారి తనుజా, మున్సిపల్ కమిషనర్లు, వివిధశాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**గజ్వేల్, జనవరి 24, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను శనివారం మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటగోపాల్ స్థానిక సిఐ రవికుమార్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. వారివెంట టిపివో, టిపిబివో, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్

## అందోలు-జోగిపేట కాంగ్రెస్‌లో 'టికెట్ల' లొల్లి..!

**-టికెట్లు దక్కకుండా సీనియర్ అడ్డుపడుతున్నారంటూ కోపతాపాలు**
**-20వ వార్డునుంచి బరిలోకి మాజీ పర్సన్ ఇన్‌ఛార్జ్ ఎస్.క్రిష్ణారెడ్డి**
**-వలస నాయకుల టికెట్లకు చెక్..!**

**జోగిపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్ల వివాదం రోజురోజుకీ ముదురుతుంది. పాత-కొత్త కాంగ్రెస్ నాయకుల కలివిడితో ఒక్కోవార్డులో ముగ్గురువరకూ టికెట్ ఆశిస్తుండటంతో పరిస్థితి రోజురోజుకీ మారిపోతుంది. ఇదిలా ఉండగా టికెట్లు ఆశిస్తున్న నాయకులు ఇప్పటికే కొంతమంది తమ వార్డులలో అడ్డగోలుగా ఖర్చులు పెడుతున్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య మీద దృష్టి పెట్టి అవసరం ఉన్నచోట బోర్లు వేయిస్తున్నారు. మొన్నటి వరకు అందోలుకు చెందిన సీనియర్ నాయకుడి కనుసన్నల్లో పార్టీ టికెట్ల వ్యవహారం కొనసాగగా గత రెండురోజుల నుంచి సీన్ మారిపోయింది. అందోలుకు చెందిన ఓ బిఆర్ఎస్ నాయకుడిని రెండురోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొంతమంది సీనియర్ కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటంతోపాటు, పార్టీని నాశనం చేస్తారా అంటూ నిలదీసినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో అందోలుకు చెందిన సీనియర్ నాయకులు మున్సిపాలిటీ టికెట్ల విషయంలో తనకేమీ సంబంధంలేదంటూ పక్కకు తప్పుకున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా అసలు అధికార పార్టీ నుంచి నలుగురైదుగురు అభ్యర్థులు ఛైర్మన్ పదవిని ఆశిస్తుండగా, జోగిపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది, జోగిపేట మేజర్ గ్రామపంచాయతీ మాజీ పర్సన్‌ఇన్‌ఛార్జ్ ఎస్.క్రిష్ణారెడ్డి 20వ వార్డులోనుంచి బరిలో ఉండటానికి ముందుకురావటంతో ఇప్పటిదాకా ఉన్న పరిస్థితి పూర్తిగా తారుమారైంది. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 20 వార్డులుండగా గత నాలుగు రోజులక్రితం వరకు కేవలం 20, 9, 2, 6, 11, 16 వార్డులలో మినహా, మిగతా వార్డులలో అభ్యర్థుల ఎంపిక ఓ కొలిక్కివచ్చింది. అయితే అందోలు-జోగిపేట మున్సిపల్ ఛైర్మన్ స్థానం ఓపెన్ జనరల్‌కు రిజర్వు అయిన సందర్భంలో 20వ వార్డు నుంచి జోగిపేట మాజీ పర్సన్‌ఇన్‌ఛార్జ్ ఎస్.క్రిష్ణారెడ్డి బరిలోకి దిగుతుండటంతో అభ్యర్థుల ఎంపిక మళ్లీ మొదటికొచ్చినట్లు తెలుస్తుంది.

ఓవైపు వార్డుల వారీగా ఏ అభ్యర్థి బరిలో ఉంటే కాంగ్రెస్ గెలుస్తుందనే విషయంలో ఇంటలిజెన్స్ ఆరా తీస్తున్నట్లు తెలుస్తుండగా, మరోవైపు ఏ వార్డులో ఎవరిని బరిలో నిలిపితే గెలిచే అవకాశాలున్నాయనే దానిపై క్రిష్ణారెడ్డికూడా స్వయంగా వార్డుల వారీగా విశ్వసనీయ సమాచారం తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. దీంతో టికెట్లు ఎవరికి దక్కుతాయో అనే ఉత్కంఠ నెలకొంది. కొంతమంది టిఆర్ఎస్ నాయకులు గతంలో ఓ సీనియర్ నాయకుడి వెంట కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఇప్పుడు వారికి టికెట్లు దక్కే అవకాశం కనిపించటం లేనట్లుగా ప్రచారం జరుగుతుంది. పార్టీకోసం సిన్సియర్‌గా కష్టపడ్డ వారి జాబితాతోపాటు, అందులో ఎవరికి టికెట్ ఇస్తే గెలిచే అవాకాశం ఉందనే దానిపై సమాలోచనలు జరుగుతున్నట్లు ప్రచారం. 20 వార్డులకు సంబంధించిన పూర్తి జాబితా మరో రెండు రోజుల్లో పూర్తిచేసి, ఆ జాబితాను మంత్రి ముందర ఉంచిన తరువాత, మంత్రి నిర్ణయం మేరకు టికెట్లను ఖారారు చేసే అవకాశం ఉంది.

## అనధికార మద్యం అమ్మకాలపై సివిల్, ఎక్సైజ్ పోలీసుల సంయుక్త దాడులు



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

**కోహెడ, జనవరి 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వరికోల్ గ్రామంలో శనివారం సివిల్, ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దాడుల్లో అనధికారంగా మద్యం అమ్ముతున్న పలువురి వద్ద 7.2 లీటర్ల మద్యం, 5.85 లీటర్ల బీరు స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు. దాడుల్లో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్, కోహెడ ఎఎస్ఐ కనకయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా నుంచి పార్క్ స్థలం రక్షించిన అధికారులు



అక్రమ కట్టడాలను జెసిబితో కూలగొడుతున్న దృశ్యం

**జిన్నారం, జనవరి 24, ప్రభాతవార్త:**
బొల్లారం గ్రేటర్ పరిధిలోని పారిశ్రామిక ఏరియాకు కేటాయించిన పార్క్ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత గ్రేటర్ అధికారులపై ఉందని స్థానిక సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్‌రెడ్డి అన్నారు. సర్వేనెంబర్ 84లోని పార్కు స్థలంలో అక్రమంగా రోడ్డు నిర్మించారని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అక్రమంగా వేసిన రోడ్డును జెసిబితో ట్రెంచ్ చర్యలు చేపట్టారు. ఖాళీగా ఉన్న పార్క్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని వాటిని పకడ్బందీ చర్యలతో రక్షించి భావితరాలకు ఉపయోగపడే విధంగా సంరక్షించాలని మహేందర్‌రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది దినేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



పోలీసులకు పట్టుబడిన పేకాటరాయుళ్లు

**మెదక్‌జిల్లా, జనవరి 24, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేర్‌రెడ్డి తెలిపారు. ఖాజాపూర్ అటవీప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పేకాట ఆడుతున్నవారిపై ఆకస్మికదాడి నిర్వహించి నలుగురిని అరెస్టు చేశారు. ఈ దాడిలో నార్సింగ్ మండలం సంకాపూర్ గిరిజన తండాకు చెందిన పాల్యా, శంకర్‌నాయక్, బానోత్ ప్రకాష్, నేనావత్ అనిల్‌ను అరెస్టుచేసి రూ.8725 రూపాయల నగదు, 4 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని, వారిని చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బెట్టింగ్‌ల వల్ల కుటుంబాలు నష్టపోతున్నాయని, యువత చెడుదారి పట్టవద్దని తెలిపారు.

## మాలలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వం సవరణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న కరణం కిషన్

**సైఫాబాద్, జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన ఎస్సీ వర్గీకరణలో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3లో మాలలకు, ఉప కులాలకు జరుగుతున్న అన్యాయాలను నివారించేందుకు, మహిళా రిజర్వేషన్‌లలో రోస్టర్ పాయింట్‌లో సవరణ చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కరణం కిషన్, ప్రధాన కార్యదర్శి మన్నె రంగ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లో, విద్యా సంస్థల ప్రవేశంలో మాలలకు తీవ్రంగా అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఫోరెన్సిక్స్ ల్యాబరేటరీ నోటిఫికేషన్‌లో మొత్తం 60 పోస్టులలో గ్రూప్-3 కేటగిరిలో ఒక్క పోస్టు కూడా రాలేదని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తు, మరొక వర్గాన్ని పూర్తిగా వెనుకకు నెట్టడం దారుణమని విచారం వ్యక్తం చేశారు. రోస్టర్ పాయింట్‌లను సవరించి మాలలు, ఉప కులాలకు విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశం కల్పించాలని వారు సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

### కార్పొరేటర్ చొరవతో పవర్ బోర్ రిపేర్ పనులు పూర్తి



పవర్ బోర్ పనులను పరిశీలిస్తున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్

**చిక్కడపల్లి జనవరి 24 (ప్రభాతవార్త ) :** గాంధీనగర్ డివిజన్ లోని టీ ఆర్ టి బస్తీ దవాఖాన పవర్ బోర్ రిపేర్ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ చొరవతో పూర్తి అయ్యాయి. గత కొంత కాలంగా "పవర్ బోర్" పనిచేయకుండా పోయిందని, బస్తీ దవాఖాన, టీఆర్టి గ్రౌండ్ నిర్వాహకులకు, స్థానికులకు నీరు లేక ఇబ్బంది కారణంగా మారిందని స్థానికులు కార్పొరేటర్ కు ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించి జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి "పవర్ బోర్ రిపేర్" పనులు చేయించారు. శనివారం కార్పొరేటర్ సూచనల మేరకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ , బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్ సిబ్బంది నిర్వహించిన రిపేర్ పనులను పర్యవేక్షించారు. కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో సమస్యను పరిష్కారించినందుకు స్థానికులు ప్రకాష్ చారి, సూర్య కుమార్, దశరథ్, బస్తీ దవాఖాన సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

### సిసి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్



సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

**చిక్కడపల్లి జనవరి 24 ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పాత మయూరి థియేటర్ లేన్ లో భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ నుండి మెయిన్ రోడ్డు వరకు సుమారు రూ: 22లక్షల జి హెచ్ఎంసి నిధులతో కొనసాగు తున్న నూతన సి సి రోడ్డు నిర్మాణం పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏ ఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, స్థానిక అపార్ట్మెంట్ వాసులతో కలిసి పర్యవేక్షించారు. నూతన సిసి రోడ్డు నిర్మాణం నాణ్యత పరిమాణాలను పాటిస్తూ, వేగవంతంగా పనులు పూర్తి చేసి, మరో పది రోజుల్లో నూతన రోడ్డు ప్రజల అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానికంగా వున్న సమస్యలను రోడ్డు నిర్మాణం పనులతో పాటు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నమని స్థానిక అపార్ట్మెంట్స్ వాసులకు కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో సుదర్శన్ ఎలైట్, భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వాసులు ఇ.శ్రవణ్ కుమార్, శేషు, అశోక్ బాజ్పు, జ్యోతి రెడ్డి, అంజన పాల్గొన్నారు.

### శంకరాచార్యకు యుపి ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న చతుర్వేది

**సైఫాబాద్, జనవరి 24 ప్రభాతవార్త:** ఇటీవల ప్రయోగరాజ్‌లో పీఠాధిపతి శంకరాచార్య, ఆయన శిష్యులు, వేద పాఠశాల విద్యార్థులపై ఉత్తరప్రదేశ్ పోలీసులు అడ్డుకుని దాడి చేయడాన్ని వేదిక్ గ్లోబల్ ఫౌండేషన్ తీవ్రంగా ఖండించింది. తక్షణమే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం శంకరాచార్యకు క్షమాపణ చెప్పాలని ఫౌండేషన్ డిమాండ్ చేసింది. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్రకుమార్ చతుర్వేది, సంయుక్త కార్యదర్శి శివరాంప్రసాద్, సభ్యులు సీతాదామోదర్‌రెడ్డి, వీరారెడ్డి మాట్లాడుతూ మౌని అమావాస్యను పురస్కరించుకుని ప్రయోగరాజ్‌లో స్నానం అచరించేందుకు ఈ నెల 18న శంకరాచార్య తన శిష్యబృందం, వేద విద్యార్థులతో కలిసి పల్లకిలో వెళుతుండగా పోలీసుల అడ్డుకుని పల్లకిలో కాకుండా నడిచివెళ్ళమని ఆదేశాలు జారీ చేశారని ఆరోపించారు. అంతేకాకుండా శంకరాచార్య, శిష్యబృందం, విద్యార్థులపై పోలీసులు దాడి చేసి నానా బూతులు తిట్టడం జరిగిందని వారు ఆరోపించారు. ఈ దాడులకు వ్యతిరేకంగా శంకరాచార్య, మిగిలిన వారందరూ నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందని, తక్షణమే ప్రభుత్వం వారికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## వనపర్తి ఐటీ హబ్ నిర్మాణానికి టెండర్లు పిలిచిన ప్రభుత్వం

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.చిన్నారెడ్డి హర్షం**

**బేగంపేట జనవరి 24,ప్రభాతవార్త**

వనపర్తి పట్టణ శివారులోని నాగారం గ్రామంలో రూ 11.35కోట్ల వ్యయంతో ఐటీ హబ్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం టెండర్ పిలవడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేసారు. ఐటీ హబ్ నిర్మాణంతో వనపర్తి జిల్లా యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ఆయన అన్నారు. ఆసక్తి ఉన్న వనపర్తి ప్రాంత ఔత్సాహికులు ఫిబ్రవరి 9వతేదీ లోగా టెండర్ బిడ్ లో పాల్గొని ఐటీ హబ్ నిర్మాణానికి కృషి చేయాలని చిన్నారెడ్డి కోరారు.

## తొలి తరం తెలంగాణ విప్లవయోధులు : డా. ఏనుగు నరసింహారెడ్డి

**రవీంద్రభారతి, జనవరి 24 ప్రభాతవార్త :** 1953లో ఎం.ఆర్.నాగం రచించిన తెలంగాణ విప్లవయోధులు తొలి తెలంగాణ నవల అని, తెలంగాణ చరిత్రకు సంబంధించి తెలంగాణ సాయుధ పోరాటం గురించిన అనేక వెలుగుచూడని అంశాలు ఈ నవలలో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. రజాకార్ల దురాగతాలు, సామాజిక పరిస్థితులు, సామాన్యజనం ఎదుర్కొన్న కష్టాలు వేదనలు, పార్టీల వైఖరులు స్పష్టంగా కనబడతాయన్నారు. ఏడు దశాబ్దాలకుపైగా ఎక్కడా లభించిని విలువైన రచనను నేటితరానికి అందించడం, చరిత్రలో కలిసిపోతున్న చారిత్రక సాక్ష్యాన్ని తిరిగి వెలుగులోకి తేవడం హర్షదాయకమన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి సభాధ్యక్షతన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన



తెలంగాణ విప్లవయోధులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి, బాలాచారి, సిధారెడ్డి, శ్రీనివాస్ తదితర అతిథులు

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు డా. నందిని సిధారెడ్డి, డా. సంగిశెట్టి శ్రీనివాస్, డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి, హెచ్.రమేష్‌బాబు, కె.పి.అశోక్‌కుమార్, జ్వలిత, సుమతి తదితరులతో కలిసి తెలంగాణ విప్లవయోధులు పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. తొలిప్రతిని రచయిత సతీమణి నాగం సుశీలమ్మకు అందించారు. ఈ నవలకు సంబంధించిన సమాచారాన్ని డా. సంగిశెట్టి శ్రీనివాస్ సేకరించారు.

## పౌర సమస్యలపై చర్చించిన కాలనీ సంఘాల ప్రతినిధుల బృందం

**- ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు కృషి : వంశీ**

**నార్సింగి, జనవరి 24 ప్రభాతవార్త :** మణికొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ఆధ్వర్యంలో శనివారం నేచర్ వాక్ గేటెడ్ కమ్యూనిటీలో కాలనీ సంఘాల ప్రతినిధుల బృందం సమావేశమైంది. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే అధికారులను అప్రమత్తం చేయాలన్న సంకల్పంతో ఈ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అర్వపల్లి వంశీ మాట్లాడుతూ ఆక్రమ ఆక్రమణల తొలగింపు, నీటి ట్యాంకర్ల సంఖ్య పెంపు, నీటి సరఫరా సమయంను 7.గంటల నుంచి 11.గంటల వరకు పొడగించడం, అగ్ని ప్రమాదాలపై అవగాహన, మాక్‌డ్రిల్స్, కొత్త రోడ్లు, ప్యాచ్‌వర్క్స్, వీధి దీపాలు, పార్కుల్లో జిమ్ పరికరాలు, రెస్ట్‌రూంలు వంటి అంశాలపై కాలనీ సంఘం ప్రతినిధులతో చర్చించామన్నారు. అక్రమ ఆక్రమణలతో రోడ్లు కుంచించుకుపోయి ట్రాఫిక్‌జాం అవుతుందని, తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అక్రమ ఆక్రమణలు తొలగించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, ఆదివారం నుంచి సిబ్బందిని పంపిస్తామని



మణికొండ అల్కాపూర్ టౌన్‌షిప్ నేచర్ వాక్ గేటెడ్ కమ్యూనిటీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రతినిధుల దృశ్యం.

మాటిచ్చినట్లు వివరించారు. నీటి సరఫరా మెరుగుపరిచేందుకు జలమండలి అధికారులను కలిశామని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్తుందని వంశీ వివరించారు. అల్కాపూర్ టౌన్‌షిప్ అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు మా కమిటీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు శంకర్‌దేవ్, శశి, శేఖర్, శ్రీధర్, ప్రదీప్‌రెడ్డి, సంతోష్, నాగార్జున, పవన్, శ్రీనివాస్‌రెడ్డి, కిషన్, మహేందర్‌చారి పాల్గొన్నారు.

### జన్మభూమి కాలనీ సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్‌పల్లి, జనవరి 24, ప్రభాతవార్త :** జన్మభూమి కాలనీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జన్మభూమి కాలనీలో కొంతమేర డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీలో కొన్ని చోట్ల విద్యుత్ స్తంబాలు కావాలని కాలనీ వాసులు కార్పొరేటర్‌కి తెలియచేయగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే కరెంటు పోల్స్ అమర్చి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.



కాలనీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, బోయకిషన్, గోపాల్, పోశెట్టిగౌడ్, రెహ్మాన్, గోపి, గురుమూర్తి, కుమార్, తిరుపతి, మల్లేష్, నాగేష్, షేక్ షా వలి, గౌస్, నరసింహ రాజు, పెంటయ్య, బాలకృష్ణ, శేఖర్, ఆంజనేయులు, చందు, లాలు, గౌడ్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, రవీందర్, ఖలీమ్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యు బి డి నాగరాణి, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి, మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు : జిల్లా సంరక్షణ అధికారి శ్రీనివాస్

**చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త :** విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, బాలికలు కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని హైదరాబాద్ జిల్లా పిల్లల రక్షణ అధికారి ఎం. శ్రీనివాస్ అన్నారు. సుల్తాన్‌షాహిలో శనివారం షహీన్ రిసోర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షురాలు జమీలా నిశాత్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఒంటరిగా ఉన్న 700 మంది పిల్లలకు ప్రభుత్వం నాలుగు వేల రూపాయాల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. న్యాయవాదులు జగదాంబ, మహలక్ష్మీలు మాట్లాడుతూ బాలికలకు అన్ని రంగాలలోను సమాన అవకాశాలను కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. బాలికలు భయపడకుండ ధైర్యంతో అన్ని రంగాలలోను చురుకుగా పాల్గొనాలని వారు తెలిపారు. షహీన్ రిసోర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు



జాతీయ బాలిక దినోత్సవంలో పాల్గొన్న న్యాయవాదులు, షహీన్ రిసోర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు జమీలా నిశాత్

జమీలా నిశాత్ మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, భద్రత, విద్యతో పాటు పలు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎజాజ్ అలీ ఖురేషీ, జగదాంబ, మహలక్ష్మీతో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు వస్తువులు పంపిణీ చేశారు.

### ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి హైదరాబాదీ అమ్మాయి సృజన

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** నగరానికి చెందిన యువ క్రికెటర్ ఎడ్ల సృజన అరుదైన అవకాశం దక్కించుకుంది. ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఇప్పటివరకు సపోర్ట్ బౌలర్‌గా ఉన్న సృజన, ఇప్పుడు ఏకంగా ప్రధాన జట్టులోకి ఎంపికైంది. మరో హైదరాబాదీ క్రీడాకారిణి ఎం. మమత గాయపడటంతో, ఆమె స్థానంలో సృజనకు ఈ అవకాశం లభించింది. వడోదరలో జరుగుతున్న ఈ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు సృజన జట్టుతో కలిసి ఆడనుంది. ఈ సందర్భంగా సృజన తన ఆనందాన్ని పంచుకుం టూ.. "ఇది ఒక ఊహించని పెద్ద సర్ప్రైజ్. ఇప్పటివరకు సపోర్ట్ బౌలర్‌గా జట్టుతో ఉండటమే గొప్ప విషయంగా భావించాను. ఇప్పుడు ప్రధాన జట్టులో అవకాశం రావడం ఒక సవాల్‌తో కూడుకున్న బాధ్యత. నాకు అవకాశం వచ్చి నప్పుడు ఖచ్చితంగా రాణించి, అందరి నమ్మకాన్ని నిలబె ట్టుకుంటాను" అని తెలిపింది. 20 ఏళ్ల సృజన మీడియం పేస్ బౌలర్. తక్కువ పరుగులిస్తూ వికెట్లు తీయడం (ఎకా నమీ రేట్) ఈమె ప్రత్యేకత. వివిఎస్ లక్ష్మణ్ వంటి దిగ్గ జాలను అందించిన సికింద్రాబాద్‌లోని ప్రఖ్యాత సెయింట్ జాన్స్ కోచింగ్ ఫౌండేషన్‌లో ఈమె శిక్షణ పొందింది. వేగం గా బౌలింగ్ చేస్తూనే, ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ మెయిం టైన్ చేయడం తన బలమని సృజన నమ్ముతుం ది. ఈమె కస్తూర్బా కాలేజీ విద్యార్థిని. తన ఎదుగుదలకు తల్లిదండ్రు లు (రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అయిన తండ్రి, గృహిణి అయిన తల్లి), కోచ్‌ల ప్రోత్సాహమే కారణమని సృజన తెలిపింది.

### జూబ్లీహిల్స్‌లో న్యాయవాదిపై కేసు నమోదు

**జూబ్లీహిల్స్, జనవరి 24, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ప్రాంతంలో అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి ఆస్తి ధ్వంసానికి పాల్పడిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 33లోని ఓ నివాసంలోకి న్యాయవాది సహా గుర్తు తెలియని వ్యక్తులు బలవంతంగా ప్రవేశించి విధ్వంసం సృష్టించారు. ఎస్క్రిప్షన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాగంటి సుబ్బారెడ్డి (54) ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఈ నెల 22న న్యాయవాది ఎం.కె. ప్రమీలా దేవి ఇతర వ్యక్తులు, కార్పెంటర్‌తో కలిసి అనుమతి లేకుండా ఇంట్లోకి ప్రవేశించారు. గాజు పలకలు పగులగొట్టి ప్రధాన ద్వారాన్ని బలవంతంగా తెరిచారు. విధుల్లో ఉన్న వాచ్‌మన్ దుర్గారావును బెదిరించి, అతని మొబైల్ ఫోన్‌ను బలవంతంగా తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న బాధితుడు డయల్-100కు సమాచారం ఇవ్వడంతోపాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రారంభమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టం బచావో సంగ్రామ్ యాత్ర




చార్మినార్ వద్ద జరిగిన ఎంజిఎన్ఆర్ఈజిఏ బచావో సంగ్రామ్ యాత్రలో పాల్గొన్న మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు, ఏఐసిసి కార్యదర్శి సచిన్‌సావంత్, డిసిసి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా

**చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త :** కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టంను నిర్వీర్యం చేస్తుదోన్న ఆరోపణలకు నిరసనగా శనివారం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి సయ్యద్ ఖాలీద్ సైపుల్లా ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ఎంజిఎన్ఆర్ఈజిఏ బచావో సంగ్రామ్ యాత్ర ప్రారంభం అయ్యింది. చార్మినార్ నుంచి పురానాపూల్ వరకు, యాకుత్‌పుర నియోజకవర్గంలో సింగరేణి కాలనీ నుంచి సంతోష్ నగర్ చౌరస్తా వరకు యాత్ర కొనసాగింది. ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్, మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంతరావు చార్మినార్ వద్ద జరిగిన ఎంజిఎన్ఆర్ఈజిఏ బచావో సంగ్రామ్ యాత్రలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని తెలిపారు. ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్ మాట్లాడుతూ కొత్త వేతన విధానంలో భద్రత లేకపోవడంపై ఆంధోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా, హైదరాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, పిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్, మాజీ పిసిసి కార్యదర్శి భీమ్ అర్జున్‌రెడ్డి, కె.రవిరాజ్,, మామిడి కృష్ణ కుమార్. కె.వెంకటేష్, మల్లికార్జున్, అబ్దుల్ ఖదీర్, యూసుఫ్ దానిష్, అరుణ్ ఠాకూర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ఆధ్యాత్మిక అనుభూతి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**జగద్గిరిగుట్ట, జనవరి 24, ప్రభాతవార్త**

శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో మనసును పవిత్రం చేసి, ఆధ్యాత్మిక అనుభూతిని ప్రసాదిస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 55వ బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ మహిమాన్విత శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూరాలని అన్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర



బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి వివేకానంద

స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, బాబు గౌడ్, బండ మహేందర్, బ్రహ్మానంద చారి, మల్లేష్ గౌడ్, మెట్ల శ్రీను, ప్రభాకర్, వెంకటేష్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను, నాగరాజు, జయకృష్ణ, మనోజ్, బిఎస్ఆర్ నాని, సాజిద్, గిరి, హనుమంత్, రాము, చంద్రశేఖర్, త్రివేణి పాల్గొన్నారు.

## గోపాలమిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**చిక్కడపల్లి జనవరి 24,ప్రభాతవార్త :**

గోపాలమిత్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, యువజన సర్వీసులు, క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శనివారం గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ గోపి లను కలిశారు. నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లంముళ్ళ శంభులింగం, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు వెంకన్న నాయక్, అశోక్ గౌడ్ తదితరులు మంత్రులకు అభినందనలు తెలిపారు. అసోసియేషన్ నాయకులు గోపాలమిత్రులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను మంత్రుల దృష్టికి



శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు

తీసుకెళ్లారు. గోపాలమిత్రుల వేతనాలు పెంచాలని, ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి, వారి బతుకుల్లో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం చొరవ చూపాలని విన్నవించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రులను కోరారు.

### తెలుగు రాష్ట్రాల మోషన్ పిక్చర్ ఫోటోగ్రఫీ ఛైర్మన్‌గా అప్పారావు నియామకం

**సైఫాబాద్, జనవరి 24 ప్రభాతవార్త:** ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్టీపిసి) తెలుగు రాష్ట్రాల మోషన్ పిక్చర్ ఫోటోగ్రఫీ ఛైర్మన్‌గా ఆర్.వి. అప్పారావు నియమితులైనారు. ఈ మేరకు శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఎఫ్టీపిసి ఇండియా జాతీయ అధ్యక్షుడు, జంగా చైతన్య, కార్యదర్శి పాకలపాటి విజయవర్మ, ప్రముఖ నటుడు, నిర్మాత కె.అశోక్‌కుమార్ తదితరులు ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగా చైతన్య ఆధ్వర్యంలో ఎఫ్టీపిసి ఇండియా తెలుగు రాష్ట్రలలో మరింతగా బలోపేతం అవుతుందని చెప్పారు. అన్ని రంగాల్లో సమర్థులైన వ్యక్తులను నియమించడం జరుగుతున్నదన్నారు. ఫొటో జర్నలిస్టుగా 4 దశాబ్దాల పాటు విశేషమైన సేవలు అందించిన అప్పారావును ఛైర్మన్‌గా నియమించడం పట్ల ఆనేక మంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు సముద్ర, బిగ్‌బాస్ సాని, ప్రముఖ నటుడు అన్నంగి రాజశేఖర్, బాలీవుడ్ నటి తన్య మంజుందర్ నటి కవిత, హేమాగుప్తా పాల్గొనా న్నరు.

### నేడే గురుకులాల్లో ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు చివరి తేదీ

**కంటోన్మెంట్, జనవరి 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ఉమ్మడి ప్రవేశ పరీక్షకు నేడు ఆదివారంతో ముగుస్తుందని గురుకుల విద్యా సంస్థల హైదరాబాద్ జిల్లా కో. ఆర్డినేటర్, మహేంద్రహిల్స్ ప్రిన్సి పాల్ శీలం సునీత తెలిపారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 5వ తరగతి, 6 నుంచి 9వరకు ఖాళీగా ఉన్న ప్రవేశాలకు ఈ నెల 25 ఆదివారం లోపల టీజిఎస్ డబ్ల్యుఆర్ఈఐఎస్ తెలంగాణ ప్రభుత్వ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసేటప్పుడు కులం, ఆదాయం, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్‌తో పాటు పాస్ ఫొటోసైజ్ ఫొటుతో దఖాస్తు చేసుకోవాలన్నారు. గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చే నెల 22న ప్రవేశపరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు.

### జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్‌కు తరలివెళ్లిన నేతలు



జెండా ఊపుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త**

జాగో భాగ్యనగర్, చలో బాలాపూర్ అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నిజాంబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి భూమండల జీవన్ మోహిత్‌తో కలిసి జెండా ఊపి బాలాపూర్‌కు బయలుదేరిన బస్సులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ దేశ భద్రత, రాష్ట్ర శాంతి, హిందూ ధర్మ రక్షణకు ముప్పుగా మారుతున్న అక్రమ చొరబాట్లపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బంగ్లాదేశ్‌కు చెందిన రోహింగ్యా చొరబాటుదారులను దేశం నుంచి పూర్తిగా తిరిగి పంపే వరకు నిరంతరంగా పోరాడి భాగ్యనగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తూము శైలేష్ కుమార్, చంద్రశేఖర్ గుప్తా, పిట్ల మనోహర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అద్భుత సంప్రదాయ భారతీయ శాస్త్రీయ నృత్యం ఆమద్



ఆమద్ నృత్యకార్యక్రమంలో దృశ్యం

**రవీంద్రభారతి, జనవరి 24 ప్రభాతవార్త :** కళాభూమి, ముద్రకథాక్షల సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరం భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాన్ని ప్రతిబింబించే విశిష్ట నృత్య కార్యక్రమం ఆమద్ (ది బిగినింగ్) శరణ్‌జీత్‌కౌర్ రూపకల్పన, నిర్వహణలో అద్భుతంగా జరిగింది. జాహ్నవి, దివ్య, శ్రీవల్లి, శరణ్‌జీత్‌కౌర్‌లు, వారి శిక్షణలోని 46మంది విద్యార్థులు తమ ప్రదర్శనలతో హోరెత్తించారు. విద్యార్థులు గణేశ వందన; సరస్వతి వందన; తీంతాల్‌పై కథక్; లపక్-ఝపక్; శంకర్ అతిప్రచండ అంశాలను, శరణ్‌జీత్‌కౌర్ చాల్ చలత్ ఛబీలీ నారీ; శ్రీవల్లిరావు ధమార్ మరియు రుమ్రీ (రోకో నా డగర్); జాహ్నవి ప్రధాన్ దేశ్‌ముఖ్ తీంతాల్‌లో సోలో నృత్యం; దివ్యఠక్కర్ ప్రజాపతి శివస్తుతి అంశాలను ప్రదర్శించి ఆహుతుల ప్రశంసలు అందుకున్నారు. అనంతరం పూరియా ధనశ్రీ రాగంలో తరానా అంశంతో వివేక్ కయాల్ తబలా ప్రదర్శన మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పర్గి నియోజకవర్గ శాసనసభ్యుడు టి.రామ్‌మోహన్‌రెడ్డి, గౌరవ అతిథులుగా డా. నరసింహారెడ్డి, కథక్ గురువు సంజయ్‌కుమార్ జోషి తదిత రులు పాల్గొన్ని కళాకారులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

### సుధాకర్ గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**పేట్ బషీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త**

132 జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సుధాకర్ గౌడ్ మాతృమూర్తి గంధం వెంకట నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం బ్యాంక్ కాలనీలోని సుధాకర్ గౌడ్ నివాసానికి చేరుకొని వెంకట నర్సమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, తోకల నగేష్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, జయం చారి, రమేష్, కాలనీ వాసులు సత్య శ్రవణ్, కృష్ణ గౌడ్, సర్వేశ్వరరావు, జగదీశ్వరరావు, మల్లేష్, పిఎస్ రమేష్, వెంకట్ రెడ్డి, సుబ్బారావు, టి.బసంత్, శ్రీరాములు, దుర్గరాజు, బ్రహ్మం, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఫిర్యాదుల పరిష్కారానికే ప్రత్యేక ప్రాధాన్యం

**- జీడిమెట్ల సర్కిల్ ఉపకమిషనర్ శంకర్‌సింగ్**

**కుత్బుల్లాపూర్, జనవరి 24 ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారంపై సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవతోపాటు పన్నుల వసూళ్లలో ఇచ్చిన ఆదేశాలను పాటించడమే లక్ష్యమని జీడిమెట్ల (సర్కిల్55) ఉపకమిషర్ డి.శంకర్‌సింగ్ అన్నారు. శనివారం జీడిమెట్ల సర్కిల్ ఉపకమిషనర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు జీడిమెట్ల సర్కిల్ ఉపకమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వడ్డేపల్లి నర్సింహ్మ కేంద్రకార్యాలయానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా ఉపకమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శంకర్‌సింగ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందింటమే లక్ష్యంగా సిబ్బంది సహాయ , సహకా రాలతో నిరంతరం కృషిచేస్తానన్నారు. పన్నుల వసూళ్లలో పారదర్శకతతోపాటు ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేకదృష్టి సారిస్తామన్నారు. పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, పన్నుల విభాగం వంటి పలు విభాగాలపై ప్రత్యేకదృష్టి అవసరమని ఆయన వివరించారు.

### సిఎం సహాయనిధితో బాధితులకు చేయూత : విజయ్ శేఖర్‌గౌడ్

**కుత్బుల్లాపూర్, జనవరి 24 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిటవరంగా మారి ఆర్థిక భరోసాను ఇస్తుందని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్‌అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌కు చెందిన కడియాల ఆనంద్‌కుమార్ తండ్రి మాధవ్‌కు రెండు లక్షల రూపాయలకు చెందిన చెక్కు మంజూరీకాగా శనివారం చింతల్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా బి.విజయ్‌శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ సిఎం రిలీఫ్‌ఫండ్ ఎల్ఓసి మంజూరీతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో స్వస్థత చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్‌నాయకులు సుధాకర్, బి. కార్తీక్‌గౌడ్, ఎర్వ సాయికిరణ్(బంటి), తేజ యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు చిత్తశుద్ధితో శ్రమించాలి

**-ప్రజావాణీ నోడల్ అధికారి దివ్య దేవరాజన్**



బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రజావాణీ నోడల్ అధికారి దివ్య దేవరాజన్.

**బేగంపేట జనవరి 24,ప్రభాతవార్త**

విద్యార్థినులు తమ జీవితాన్ని గొప్పగా తీర్చిదిద్దుకోవాలంటే చిత్త శుద్ధితో శ్రమించాలని సీఎం ప్రజావాణీ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ పిలుపు నిచ్చారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాప వేదిక, ప్రభుత్వ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ టి.భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ కన్వీనర్ ,రిటైర్డ్ బోటనీ ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, సమతా సబ్ కమిటీ కన్వీనర్ ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా.పి.రజని, కళాశాల ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.ఆనీ షెరాన్, జన విజ్ఞాన వేదిక సభ్యులు డి.విమల, శాంతి, రాజరాజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చిత్ర లేఖనం, పోస్టర్ తయారీ పాటలు, నాటికలు, వ్యాసరచన, వక్తృత్వం, చర్చావేదికల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. నూతనంగా ఎఫ్ ఏ సీ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అప్పియా చిన్నమ్మ నిర్వహకులను అభినందించారు.



గాజులరామారంలోని ప్రఖ్యాతగాంచిన శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న కూన శ్రీశైలం గౌడ్

## చాకరిమెట్ల అంజన్నకు ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, జనవరి 24, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన చిన్నగొట్టుముక్కల గ్రామ పంచాయతీలో గల చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామికి ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయశర్మ మాట్లాడుతూ సహకార ఆంజనేయస్వామి కృపతో ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకువచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు దేవదత్తశర్మ, దేవిశర్మ, హర్షశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**-నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



బిఆర్ఎస్‌లో చేరిన వారితో వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 24 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం, మున్సిపల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల సతీష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాణ్‌కార్ నర్సింగరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు చూసి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రైతు భరోసా ఇవ్వకుండంలేదని, గురుకులాలను గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది రాజిరెడ్డి, పాల రమేష్‌గౌడ్, అహ్మద్, హనుమంతరెడ్డి, శివకుమార్, వెంకటేష్‌యాదవ్, ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దు

**-మునిగడపలో ప్రజలకు అవగాహన కల్పించిన కళాకారులు**



మునిగడపలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

**జగదేవ్‌పూర్, జనవరి 24, ప్రభాతవార్త:**

ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాయమాటలు చెప్పి మోసగించే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బిజ్జురి రవికుమార్, సారధి కళాబృందం కళాకారులు అన్నారు. శనివారం మండల పరిధిలోని మునిగడప గ్రామంలో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్‌ల ఆదేశాల మేరకు ప్రజలను చైతన్యపరుస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీమ్ లీడర్ శ్యామ్, ప్రముఖ కళాకారుడు డాక్టర్ పన్నీరు శ్రీనివాస్, తెలంగాణ సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం, సనువాల కనకయ్య, గెంటె హరిప్రసాద్, ఎల్ల సిద్దులు, తండ బిక్షపతి, రాచపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా బాలికల దినోత్సవం



బాలికల దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

**నర్సాపూర్, జనవరి 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో శనివారం ఘనంగా బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు అవంచ గ్రామ సర్పంచ్ రాజీపేట స్రవంతి కరుణాకర్ బాలికలను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను మంచిగా చదివించడమే కాకుండా ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయకుండా మంచిగా చదివించి ఉన్నత వ్యక్తులుగా తయారు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, అంగన్వాడీ టీచర్ పాపారాణి ,సిఏ మల్లేశ్వరి. పంచాయతీ కార్యదర్శి మల్లేశం, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన విద్యార్థులు

**వెల్దుర్తి, జనవరి 24, ప్రభాతవార్త:**

మండలంలోని ఎం జలాల్పురం గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు క్యాలెండర్‌ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కృష్ణ తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు

**-అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్ విజయలక్ష్మి**



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ విజయలక్ష్మి దృశ్యం

**రామచంద్రాపురం, జనవరి 24, ప్రభాతవార్త:**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతీ నగర్ డివిజన్ పరిధిలోని 10 కోట్లకు పైగా రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్, జోనల్ కమిషనర్ హేమంత్, మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి ఆదర్శరెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డిలు హాజరై మేయర్‌తో కలిసి కన్యకా పరమేశ్వర ఆలయంలో మేయర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. కన్యకాపరమేశ్వరి ఆలయ సమీపంలో 5.77కోట్లతో నిర్మించిన 104 దుకాణాల బజార్‌ను, బొంబాయా కాలనీలో 2.47కోట్లతో నిర్మించిన ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించగా ఎంఐజీ కాలనీలో 1.20కోట్ల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్, కార్పోరేటర్ ఉష్పయాదవ్, మాజీకార్పోరేటర్ అంజయ్య, మాజీసర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**-ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

**నర్సాపూర్, జనవరి 24, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నా ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేసిన నేపథ్యంలో ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తోపాటు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రతి దుకాణాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకుముందు ఇచ్చిన 12హామీలను నెరవేర్చ కుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు భోగ శేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి, సీనియర్ నాయకులు సత్యంగౌడ్, నాయకులు రింగుల ప్రసాద్, బాల్‌రెడ్డి, షేక్ హుస్సేన్, తొంట వినయ్, ఆంజనేయులుగౌడ్ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి బిఆర్ఎస్ నాయకులు

## కల్లుగీత కార్మిక సంఘం క్యాలండర్ ఆవిష్కరించిన కలెక్టర్



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 24, ప్రభతవార్త:**

కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ రూపొందించిన2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం కలెక్టరేట్‌లో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు కృష్ణా గౌడ్ వట్టిపల్లి మండల నాయకులు యాదగౌడ్ హత్నూర మండల నాయకులు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## శాంతిభద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలు కీలకం

**-ఏసిపి సదానందం హుస్నాబాద్ ఏసిపి సదానందం**



సిసి కెమెరాలు ప్రారంభిస్తున్న ఏసిపి సదానందం

**హుస్నాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త**

గ్రామాల్లో శాంతి భద్రతను పటిష్టం చేయడంలో సిసి కెమెరాలు మూడవ కన్నులా పనిచేస్తాయని హుస్నాబాద్ ఏసిపి సౌదారపు సదానందం అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో జిఫైవ్ (బి5) టౌన్‌షిప్, గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన 6 కమ్యూనిటీ సిసి కెమెరాలను స్థానిక సీఐ కోంద్ర శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేరాల నియంత్రణకు, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించడానికి సాంకేతికత ఎంతో దోహదపడుతుందన్నారు. సామాజిక బాధ్యతగా సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన జిఫైవ్ టౌన్‌షిప్ యాజమాన్యాన్ని, గ్రామస్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్, హుస్నాబాద్ ఎస్ఐ పాకాల ఎస్ఐ లక్ష్మారెడ్డి, విపిఓ నరేష్, వార్డుసభ్యులు ఉన్నారు.

## విద్యతోనే బాలికలకు బంగారు భవిష్యత్తు

**-అదనపు ఎస్పీ మహేందర్**



విద్యార్థులకు మెమోంటోలు అందజేస్తున్న అదనపు ఎస్పీ

**మెదక్ టౌన్, జనవరి 24, ప్రభాతవార్త:**

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడిన అదనపు ఎస్పీ, నేటి సమాజంలో బాలికలు అన్నిరంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారని తెలిపారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో షీటీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ మహిళలు, బాలికల భద్రత కోసం పనిచేస్తున్నాయని, అవసరమైన సందర్భాల్లో వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినుల తల్లిదండ్రులను సత్కరించి, నాటకాలు, క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయ, డీడబ్ల్యూఓ హేమ భార్గవి, ప్రిన్సిపాల్ తార సింగ్, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత, సీడీపీఓ వెంకటరమణమ్మ, ఐసీపీయస్ కోఆర్డినేటర్ రాహుల్, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టిజిఐసి చైర్మన్

**సదాశివపేట, జనవరి 24, ప్రభాతవార్త:**

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలోని డీసీఎంఎస్ రైతు కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాని నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కందుల పంటను సాగు చేస్తున్న రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దళారుల మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా రైతుల నుంచే కందులను కొనుగోలు చేయడం ద్వారా న్యాయమైన ధర లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు జగ్గాప్రభుత్వమే ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, సర్పంచులు ఒగ్గు శ్రీనివాస్, రాచర్ల స్రవంతి విజయభాస్కర్ రెడ్డి, బలరాం అనిత శ్రీనివాస్, ఆశి రెడ్డి, భారతమ్మ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. కేంద్రం ప్రారంభం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## పోటీపరీక్షల ఉచితశిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**-ఈనెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి అడిషనల్ కలెక్టర్ నగేష్**



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా అదన కలెక్టర్ నాగేష్

**మెదక్ టౌన్, జనవరి 24, ప్రభాతవార్త:**

గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సింధు, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూఈ నెల 30 వ తేదీ వరకు దరఖాస్తు లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ, బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8 న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా, మెరిట్ ఆదరంగా ఎస్సీలకు 75, బీసీ లకు 15 , ఎస్టీ లకు 10 శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు ఇందులో ఫిజికల్ హ్యాండీక్యాప్ అభ్యర్థులకు 5, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు.100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఉచితశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-సంగారెడ్డి ఆదనపు కలెక్టర్ పాండు**



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఆదనపు కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి జనవరి 24, ప్రభతవార్త:**

టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్ .పాండు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అడిషనల్ ఆర్.పాండు అన్నారు . శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, స్టడీసర్కిల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 30 వ తేదీ వరకు దరఖాస్తు లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8 న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా , మెరిట్ ఆదరంగా ఎస్సీలకు 75, బీసీ లకు 15 , ఎస్టీ లకు 10 శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు ఇందులో ఫిజికల్ హ్యాండీక్యాప్ అభ్యర్థులకు 5, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు., ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి. వెంకటేశ్వర్లు.జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి. అఖిలేష్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రామదాసు జయంతి ఉత్సవ పత్రికల ఆవిష్కరణ




ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న ఏసిపి నరసింహులు

**గజ్వేల్ టౌన్, జనవరి 24, ప్రభాతవార్త:**

భద్రాచల రామదాసు 393వ జయంతోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను శనివారం శ్రీ రామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గజ్వేల్ ఏసిపి నరసింహులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి నరసింహులు మాట్లాడుతూ ఎన్నో కష్టాలను అనుభవించి భద్రాచలంలో సీతారాములకు ఆలయం నిర్మించి చరిత్రలో నిలిచిపోయిన గొప్ప భక్తుడు భక్త రామదాసు అన్నారు. రామ కీర్తనలు ఎన్నో రచించిన, అందించిన రామదాసు సేవలను కొనియాడారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్‌బాబు మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే ప్రతి పుణ్య కార్యక్రమం రామకోటి రామరాజు మనందరికి తెలియజేయడం, అందులో మనం భాగస్వాములం కావడం ఎంతో అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ధరం గురువారెడ్డి, మెతుకు నర్సింలు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, దూస మహేష్, నాగేందర్ పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధే భవితకు భరోసా

**-సీనియర్ డేటా సైంటిస్ట్ ప్రవీణ్‌కుమార్**



విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న సైంటిస్ట్

**పటాన్‌చెరు, జనవరి 24, ప్రభాతవార్త:**

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేథస్సు, డేటా సైన్సులో నైపుణ్యాభివృద్ధి సాధించాలని, అప్పుడు ఉద్యోగాలే మనను వెతుక్కుంటూ వస్తాయని ఆమ్జెన్ ఇండియా సీనియర్ డేటా సైంటిస్ట్, ఏఐ లీడ్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాలవిభాగం ఆధ్వర్యంలో నేర్చుకోవడానికి, నిర్మించడానికి, వినియోగించడానికి అవసరమైన కృత్రిమ మేధస్సు ప్రాథమికాంశాలు అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో గీతం, ఇతర కళాశాలల ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా హాజరయ్యారు. ఈకార్యక్రమాన్ని గణిత, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేశారు.

## రోడ్డుభద్రత వారోత్సవాల అవగాహన సదస్సు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 24, ప్రభాతవార్త:**

రోడ్డుభద్రత వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ పటాన్‌చెరు ఆధ్వర్యంలో ట్రాఫిక్ భద్రతపై మత పెద్దలకు ఇస్నాపూర్ మసీదు ప్రాంతంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూర ప్రాంతాలకు ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించడం, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, అనవసర సమయాల్లో ఓవర్‌టేక్ చేయడం వంటి కారణాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలు నాయక్ ఏ.ఆంజనేయులు సబ్ ఇన్స్పెక్టర్ మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి

**-జిల్లా ఇన్‌చార్జి రవాణాశాఖ అధికారి లక్ష్మణ్**




విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న ఇన్‌చార్జి డిటిఓ లక్ష్మణ్

**సిద్దిపేట అర్బన్, జనవరి 24, ప్రభాతవార్త:**

జాతీయ రోడు భద్రత మాసోత్సవాలు 2026లో భాగంగా సిద్దిపేట జిల్లా రవాణాశాఖ ఇన్‌చార్జి అధికారి వి.లక్ష్మణ్, ఎంవిఐ శంకర్‌నారాయణలు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు సైకిల్ యాత్ర నిర్వహించారు. పట్టణంలోని క్రాంతి, సెలిస్టియల్,ఆదర్శ, మాస్టర్ మైండ్స్, ఎవీఎం పిల్లలతో కొత్త బస్టాండు నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీని ఎసిపి రవీందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ హైదారాబాద్ రోడు మీదుగా పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా రవాణాశాఖ అధికారి వి.లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబద్దతతో నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, బీమా కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. టౌన్ సిఐ వాసుదేవరావు, ఎంవిఐ శంకర్‌నారాయణ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎంవిఐ శ్రీకాంత్‌రెడ్డి,రవాణా, పోలీసుశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్ సరఫరా బంద్

**జహీరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:**

ఈ నెల 25వ తారీఖున పట్టణంలోని 132 కెవి ఎస్ఎస్‌లో మరమ్మత్తుల కారణంగా పట్టణంలో విద్యుత్ సరఫరా ఉండదని పట్టణ విద్యుత్ ఏఈ నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, అందుకు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు తమ వంతు సహకరించాలని ఏఈ నాగరాజు సూచించారు.

## గంగోజిపేటలో బోరును ప్రారంభించిన సర్పంచి

**చౌటకూరు, జనవరి 24, ప్రభాతవార్త:**

మండలపరిదిలోని గంగోజిపేట గ్రామంలోని 7వవార్డులో ఏర్పాటుచేసిన బోరును గ్రామసర్పంచ్ కుమ్మరి నవనీతఅశోక్ శనివారం ప్రారంభించారు. కాలనీవాసుల వినతి మేరకు బోరును డ్రిల్ చేయించి సింగల్ ఫేజ్ మోటారును బిగించి తాగునీటి సరఫరాకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తస్లీమాబేగం, వార్డుసభ్యులు రాజాగౌడ్, ప్రసాద్, నందిని తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని కూతురు ఆత్మహత్య

**ములుగు, జనవరి 24, ప్రభాతవార్త:**

తల్లిదండ్రులు మందలించారని కూతురు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన మంజం రిషిద్దేష్ భార్యపిల్లలతో కలిసి ఎనిమిది నెలల క్రితం కొత్తూరు గ్రామానికి వచ్చి ఇక్కడ ఉన్న జామ్ జామ్ కంపెనీలో కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇతనికి భార్య హెబల్‌దేవితో పాటు ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కూతురు సంగీతకుమారి(16) తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండడంతో తల్లి మందలించినా మార్పు రాలేదు. ఈనెల 23వ తేదీ శుక్రవారం కిరాణా షాపుకు వెళ్ళివస్తానని చెప్పి వెళ్ళిన కూతురు ఆలస్యంగా ఇంటికి రావడంతో ఇంతసేపు ఎక్కడికి వెళ్ళావని మందలించడంతో వారు నివసిస్తున్న ఇంట్లోని గదిలోకి వెళ్ళి ఎంతసేపటికి డోర్ తీయకపోగా, పిలిచినా పలకలేదు. దీంతో కుటుంబసభ్యులు బలవంతంగా డోర్‌ను తీయగా దూలానికి చున్నీతో ఉరివేసుకొని ఉంది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయింది. మృతురాలి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దత్తగిరి ఆశ్రమంలో భరతముని ఆరాధనోత్సవాలు

-ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు, కళా ప్రదర్శనలు




భరతముని ఆరాధనోత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం

**ఝరాసంగం, జనవరి 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో శనివారం భరతముని ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. హైద్రాబాద్‌కు చెందిన స్వరమహతి కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలను ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్యశిఖామణి అవదూతగిరిమహారాజ్(అప్పగారు), సిద్దేశ్వరానందగిరిమహారాజ్‌లు జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. హైద్రాబాద్, వివిధప్రాంతాలనుంచి వచ్చిన చిన్నారులు, కళాకారులు భరతమునిని స్మరిస్తూ భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదర్శించారు. చిన్నారుల, కళాకారుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ధనసిరి మఠాధిపతి వీరేశ్వరశివాచార్య, రాజయోగ ఆశ్రమపీఠాధిపతి రాచయ్యస్వామి, జహీరాబాద్ డిఎస్‌పి సైదానాయక్, గ్రామసర్పంచి రాజులు హాజరై కళాకారులను ఘనంగా సన్మానించారు.

## ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వద్దు

-డిఆర్‌డిఎ ఎపిడి బాలరాజు



సంగుపేటలో నర్సరీని పరిశీలిస్తున్న డిఆర్‌డిఎ ఎపిడి బాలరాజు

**జోగిపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని డిఆర్‌డిఎ అడిషనల్ పిడి బాలరాజు అన్నారు. శనివారం మండలపరిధిలోని పోతిరెడ్డిపల్లి, సంగుపేట గ్రామపంచాయతీల్లో ఆయన పర్యటించి నర్సరీ, ఎన్ఆర్ఈజిఎస్ పనులను పరిశీలించారు. అనంతరం జోగిపేట మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఉపాధిహామీ పనుల్లో కూలీలకు గిట్టుబాటయ్యే పనులనే ఎంపికచేయాలని, అలా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని అన్నారు. అంతేగాకుండా ఫైనాన్షియల్ ఇయర్ మార్చ్‌తో ముగుస్తుందని, అందుకని ఏమైనా పెండింగ్‌బిల్లులుంటే ఇపుడే క్లియర్ చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ప్రతిఒక్కరూ ఇళ్లు కట్టుకునేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఇందులో ఎంపిడివో రాజేశ్‌కుమార్, ఎంపివో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి మండలస్థాయి సిఎంకప్ క్రీడలు

**చౌటకూరు, జనవరి 24, ప్రభాతవార్త:**
ఈ నెల 29వ తారీఖు నుంచి 31వ తేదీ వరకు మండల స్థాయి సిఎంకప్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు. 29న బాలికలకు, 30,31న బాలురకు చౌటకూరులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 5గంటలవరకు క్రీడలు కొనసాగుతాయన్నారు. క్రీడాకారులు ఆన్‌లైన్‌లో ఈ నెల 26 సాయంత్రం 5గంటలవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. క్రీడల్లో పాల్గొనుజట్లకు క్లస్టర్‌స్థాయి నుంచి వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ క్రీడలు ఉంటాయన్నారు. చౌటకూరుక్లస్టర్‌లో చౌటకూరు, సరాఫ్‌పల్లి, పోసాన్పల్లి, కోర్పోలు క్లస్టర్‌లో కోర్పోలు, సుల్తాన్‌పూర్, బొమ్మరెడ్డిగూడెం, ఉప్పరిగూడెంక్లస్టర్‌లో ఉపరిగూడెం, బద్రిగూడెం, శివంపేట్‌క్లస్టర్‌లో చక్రియాల్, శివంపేట్, లింగంపల్లి, వెండికోల్, వెంకటకిష్టాపూర్, తాడిదాంపల్లిక్లస్టర్‌లో గంగూజ్పేట్, తద్దాన్‌పల్లి గ్రామాల పాఠశాలలు ఉన్నాయని వివరించారు.

## బాలికలు విద్యావంతులైతే కుటుంబాలకు మేలు

-బాలికల దినోత్సవంలో పిహెచ్‌డి డాక్టర్ ప్రతిభ



సిర్గాపూర్‌లో బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**సిర్గాపూర్, జనవరి 24, ప్రభాతవార్త:**
బాలికలు విద్యావంతులు అయితే కుటుంబాలకు మేలు చేకూరుతుందని సిర్గాపూర్ పిహెచ్‌సి డాక్టర్ ప్రతిభ అన్నారు. బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని పిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పాల్గొని బాలికలకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో మండలవిద్యాధికారి నాగారం శ్రీనివాస్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, సిఆర్‌పి శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సఫాయి కార్మికుల వేతనాలు మంజూరు



కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

**బొల్లారం, జనవరి 24, ప్రభాతవార్త:**
జిహెచ్ఎంసి 272 డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు మూడునెలల వేతనాల సమస్య పరిష్కారమైంది. గతకొంతకాలంగా జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులుపడుతున్న కార్మికులు, తమగోడును పట్టణ బిజెపి అధ్యక్షుడు కెజిఆర్ ఆనంద్‌కృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆనంద్‌కృష్ణారెడ్డి, బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డిదృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ సంబంధిత డిసి కమిషనర్‌తో మాట్లాడి వేతనాలు వెంటనే విడుదలచేయాలని ఆదేశించారు. నాయకులకృషితో జీతాలు మంజూరుకావడంతో కార్మికులు హర్షం వ్యక్తంచేస్తూ ఎమ్మెల్సీ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవంతమైన వైద్యశిబిరం..

**రామాయంపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
రామాయంపేట పట్టణంలోని ఐదోవార్డులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శనివారం టిపిసిసి కార్యదర్శి సుప్రభాతరావు ప్రారంభించగా, 180మంది పరీక్షలుచేయించుకున్నారు. మేడ్చల్ మెడిసిటీ వైద్యులు చేరుకొని షుగర్, బిపి పరీక్షలు జరిపి, కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. అలాగే వివిధరకాల సర్జరీల కోసం 35మందిని వైద్యులు ఎంపికచేశారు. వీరిని రెండుమూడురోజుల్లో ఆసుపత్రి వాహనంలో తీసుకెళ్తారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వెంకటి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, వినయ్‌సాగర్, దోమకొండ యాదగిరిలతోపాటు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా సభ్యులు లక్ష్మణ్‌యాదవ్, హెల్త్‌క్యాంపుల నిర్వాహకులు దామోదర్‌రావుతోపాటు పలువురు ఉన్నారు.

# రైతులకు న్యాయం చేయాలి

**యాసంగి పంటకు సాగునీటిని విడుదల చేసేలా ఇరిగేషన్ అధికారులను ఆదేశించాలి ఉమ్మడిమెదక్‌జిల్లా రైతులపక్షాన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖరాసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
యాసంగి పంటకు సాగునీరు అందిస్తారా, లేదా అన్న ఆందోళనలలో ఉమ్మడిజిల్లా రైతులు ఉన్నారని వెంటనే యాసంగిపంటకు సాగునీటిని విడుదల చేసేలా ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శనివారం రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖరాశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాళేశ్వరంప్రాజెక్టులో భాగంగా అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల నిర్మాణాలను చేపట్టినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ రిజర్వాయర్ల ద్వారా వరుసగా గత 6 యేళ్లనుంచి జిల్లాలోని రైతాంగానికి గోదావరి జలాలు అందించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన నాలుగుప్రాజెక్టుద్వారా 5జిల్లాలు సిద్దిపేట, మెదక్, యాదాద్రి, జనగామ, సిరిసిల్లలకు తాగు, సాగు నీరు అందించామని లేఖలో గుర్తుచేశారు. గత యేడాది యాసంగిపంటకు కాళేశ్వరం జలాలలో నాలుగుప్రాజెక్టులద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా కలిపి 3లక్షల ఎకరాల పంట సాగు చేయడం జరిగిందన్నారు. ఈ యేడు సైతం యథావిధిగా సాగునీరు అందించడానికి నీటి ప్రణాళిక కమిటీని ఆదేశించాలని లేఖలో కోరారు. ఇప్పటికే యాసంగికి రైతులు నాట్లువేసుకొని సాగునీటి కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పక్షాన నీటివిడుదలకై భరోసా ఇవ్వాలని తెలిపారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాలువల ద్వారా పంట పొలాలకు నీరు అందించాలన్నారు. ప్రాజెక్టుల ద్వారా చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలతో భూగర్భజలాలు పెరిగేవి ఈయేడు సైతం చెరువులకు, కుంటలకు, చెక్ డ్యాంలకు కాలువల ద్వారా నీటిని విడుదలచేసి భూగర్భజలాలు పెంచేందుకు కృషిచేయాలన్నారు. సాగునీటి విడుదలపై ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసి ప్రభుత్వం పక్షాన ఉమ్మడిజిల్లా రైతాంగానికి తక్షణమే నీటిని విడుదలచేసి రైతులను ఆదుకోవాలని లేఖలో డిమాండ్‌చేశారు.

## కెటిఆర్‌కు మాజీ ఎమ్మెల్యే మద్దతు



మాజీమంత్రి కెటిఆర్‌కు మద్దతుతెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**కల్హేర్, జనవరి 24, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించిన మాజీ మంత్రి కెటిఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హెచ్చరించారు. సిట్ విచారణ ముగిసాక నవ్వుతూ హైద్రాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు చేరుకున్న కెటిఆర్‌ను భూపాల్‌రెడ్డి కలుసుకుని మద్దతు ప్రకటించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ డా.సత్యనారాయణ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డా.సత్యనారాయణ

**బెజ్జంకి, జనవరి 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజతోపాటు ప్రారంభోత్సవాలు చేశారు. తోటపల్లి గ్రామంలో ఎల్లమ్మగుడి ఆవరణలో నూతనంగా వేసిన బోరును ఆయన ప్రారంభించారు. అలాగే గాగిల్లాపూర్‌గ్రామంలోని ప్రభుత్వపాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. బెజ్జంకి క్రాసింగ్ వద్ద మహిళాసంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. పోతారంలో మహిళాసంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేయడంతోపాటు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయాకార్యక్రమాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండలపార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, ఆయాగ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముప్పారంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ



ముప్పారంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ దృశ్యం

**అల్లాదుర్గం, జనవరి 24, ప్రభాతవార్త:**
బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచి కవిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని ముప్పారంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటుచేసి కమిటీ బాధ్యులను సర్పంచి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గణేష్, ఐకెపి మల్లప్ప, వైద్యసిబ్బంది నిర్మల, ఉపసర్పంచి, పాలకవర్గ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీమహమ్మాయి దేవాలయం



వార్షిక బ్రహ్మోత్సవాల పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 24, ప్రభాతవార్త:**
సిద్దిపేటజిల్లా కేంద్రంలో పారుపల్లి వీధిలోగల శ్రీమహమ్మాయి దేవాలయం 126వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 26న వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఫిబ్రవరి 7వరకు అంగరంగవైభవంగా కొనసాగుతాయని కౌన్సిలర్, జిల్లా స్వర్ణకారసంఘం కన్వీనర్, వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వాహకులు ధర్మవరం బ్రహ్మం తెలిపారు. అమ్మవారి సన్నిధిలో శనివారం 126వ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఉత్సవాల నిర్వాహకులు వెంకటనర్సయ్య, మహేష్, మోహన్‌బాబు, ప్రభాకర్, ఆలయ అర్చకులు శంకరాచార్యులతోకలిసి ఆవిష్కరించి మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో మహారుద్రయాగ సహిత అఖండశత చండీయాగం, శ్రీపార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26న గ్రామ దేవతలపూజలు, వల్మీకపూజ(పుట్టబంగారం తెచ్చే కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. ఫిబ్రవరి 1న శ్రీపార్వతీపరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి3న 11వేల116గాజులు, 9వేల పసుపుకొమ్ముల చేత శ్రీమహమ్మాయమ్మదేవికి విశేషపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. 5న అమ్మవార్లకు సుగంధ ద్రవ్యాలచేత మహాభిషేకం, 7న రథోత్సవం అమ్మవారి శోభాయాత్ర, కోమటిచెరువులో చక్రస్నానం, మహాసంప్రోక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 7 వరకు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతినిత్యం అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. చండీయాగంలో పాల్గొను దంపతులు రూ.2,516 కమిటీకి చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. 108కలశాలతో అభిషేకంలో పాల్గొను దంపతులు రూ.1.116, కళ్యాణంలో పాల్గొనే దంపతులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికృపకు పాత్రులుకావాలని కోరారు.

## సరస్వతీపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



కళాకారులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 24, ప్రభాతవార్త:**
వసంతపంచమిని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌భవన్‌లో బెంగాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్వతీదేవి పూజాకార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం ఉత్సవకమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు షకీల్, రామ్మోహన్, ఉత్సవ కమిటీ సభ్యులు రవి, చటర్జీ, మండల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు

-కొంతాన్‌పల్లి సర్పంచి విజయవెంకటరామిరెడ్డి

**శివంపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని కొంతాన్‌పల్లి సర్పంచి విజయ వెంకటరాంరెడ్డి అన్నారు. శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా గ్రామంలోని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచి ముఖ్య అతిథిగా విజయ వెంకటరాంరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి, గ్రామ వార్డు సభ్యులు గ్రామస్థులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్స్, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రెండు గ్రూపులుగా చీలిన కాంగ్రెస్

**-రెండు గ్రూపులను పెంచిపోషిస్తున్న మీసం బ్రదర్స్**
**-డిసిసి అధ్యక్షురాలు అంక్షరెడ్డి సాక్షిగా బయటపడిన గ్రూపులు**



డిసిసి అధ్యక్షురాలు అంక్షరెడ్డిని నిలదీస్తున్న మీసం మహేందర్‌యాదవ్

**చిన్నకోడూరు, జనవరి 24, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ పథకాన్ని రద్దుచేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చిన్నకోడూరు మండలకేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మీసం బ్రదర్స్ రెండు గ్రూపులుగా ఏర్పడి ఒకవర్గం చిన్నకోడూరులో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. మరోవర్గం మాకు తెలియకుండా సమావేశం ఎలానిర్వహిస్తారని డిసిసి అధ్యక్షురాలు అంక్షరెడ్డిని నిలదీశారు. పార్టీ కష్టకాలంలో పనిచేసి కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్న ప్రస్తుత మండలపార్టీ అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్ తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం ఎలా ఏర్పాటు చేస్తారని నిలదీశారు. సమావేశానికి బాధ్యతవహించిన డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజుయాదవ్‌తోపాటు సీనియర్లమని చెప్పుకునే మరోవర్గం కార్యకర్తలు సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు. మీసం మహేందర్ వర్గీయులు సమావేశంలో నిలదీయడంతో వెంటనే సమావేశం ముగించుకొని జిల్లా కార్యవర్గం వెళ్లిపోయింది. సమావేశంలో ఏమి జరుగుతుందో తెలియక ఢిల్లీ నుంచి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పంపిన ఎఐసిసి కార్యదర్శి సచిన్ సహా తల నెత్తిపట్టుకున్నారు. చిన్నకోడూరులో గత కొన్నియేళ్లుగా గ్రూపు తగదాలు సాగుతుండడంతో కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఏనాయకుని మాటలు వినాలో అర్థంకాని పరిస్థితిలో సందిగ్ధంలో పడిపోయారు. డిసిసి అధ్యక్షులు అంక్షరెడ్డిది ఒక వర్గం, సిద్దిపేట నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణది మరోవర్గంగా చిన్నకోడూరులో జరిగిన సమావేశంలో తేటతెల్లమైంది.

## మున్నూరుకాపు సంఘం అభివృద్ధి పనులకు మెదక్ ఎంపి నిధుల నుంచి మంజూరు



మాట్లాడుతున్న మున్నూరుకాపు సలహాసంఘం సభ్యులు

**సిద్దిపేట అర్బన్, జనవరి 24, ప్రభాతవార్త:**
సిద్దిపేట పట్టణంలో 11మందిసభ్యులతో ప్రారంభమైన మున్నూరుకాపు సంఘం నేడు 264మంది సభ్యులతో ముందుకు సాగుతుందని మున్నూరుకాపు సలహాసంఘం సభ్యులు డాక్టర్ భూమయ్య, బుస్సా శ్రీనివాస్, ఆకుల మల్లేశం, నాయకం తిరుపతి, నాయకం కిష్టయ్యలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మున్నూరుకాపు సంఘంలో అదనపు గదుల నిర్మాణాలతో పాటు వివిధ అభివృద్ధిపనులకు సంఘం మాజీ అధ్యక్షులు నీలం యాదగిరి, బిజెవైఎం రాష్ట్ర నాయకులు దినేష్ సహకారంతో మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్‌రావు తన ఎంపి నిధుల నుంచి రూ.10 లక్షల మంజూరు చేస్తూ ఉత్తర్వుల కాపీని అందజేశారని తెలిపారు. సంఘం అభివృద్ధి పనులకు మార్చిలోపు మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ఎంపి రఘునందన్‌రావు హామీ ఇచ్చారని తెలిపారు. ఫిబ్రవరి 1న మున్నూరుకాపు సంఘం ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో సంఘంప్రతినిధులు మాజీ కౌన్సిలర్ పాల చంద్రశేఖర్, పోలీసు రాజులు, సత్యనారాయణ, నీలం యాదగిరి, దినేష్, ఆకుల బాలయ్య, రాజు, బుస్సా మన్మోహన్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి మహాపాదయాత్ర




పాదయాత్రకు బయలుదేరిన దృశ్యం

**సదాశివపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
సదాశివపేట నుండి 300 కిలోమీటర్ల పైన ఉన్న శ్రీశైలానికి శనివారం స్థానిక సంగమేశ్వర మందిరం నుండి స్త్రీ పురుషులంతా కలిసి సుమారు 15 మంది పాదయాత్రగా బయలుదేరారు. ఈసందర్భంగా శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీశైలం భ్రమరాంబాసమేతమల్లికార్జునస్వామి చెంతకు 10వసారి పాదయాత్ర చేస్తున్నానని, నాతోపాటు ఇంకా 15 మందిని పాదయాత్రకుతీసుకువెళ్తున్నానని అన్నారు. వీరివెంట సుజ్ఞాని, రాజేశ్వరి, కృష్ణచారి, కంసల్య, మంగళం, పుష్ప, యాదమ్మ తదితరులు ఉన్నారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు



ఆటలు ఆడుతున్న విద్యార్థులు

**సదాశివపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
విద్యార్థులు ఈ దశలోనే చదువుతోపాటు ఆటలలో కూడా బాగా రాణించాలని ప్రభుత్వం వీరిగురించి ప్రత్యేకంగా టీచరును కూడా నియమించిందని గవర్నమెంట్ న్యూ హైస్కూల్ హెడ్మాస్టర్ రవికుమార్ తెలిపారు. సోమవారం జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకుని పిడి టీచర్ సబ్రిన్ ఫాతిమా విద్యార్థులకు మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్, రన్నింగ్, వాలీబాల్ మొదలగు వివిధరకాల ఆటలపోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీవిద్యార్థులకు రిపబ్లిక్ డే రోజున బహుమతులను ప్రదానం చేస్తామని పాఠశాల హెడ్మాస్టర్ రవికుమార్ తెలిపారు.

## నూతన సిపి సాధన రష్మీ పెరుమాళ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్జీవో ప్రతినిధులు



సిపికి పూలమొక్కను అందిస్తున్న టిఎన్జీవో ప్రతినిధులు

**సిద్దిపేట రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :**
ఇటీవల సిద్దిపేట పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సాధన రష్మీపెరుమాళ్‌ను సిద్దిపేట జిల్లా టిఎన్జీవోల పక్షన సిపి కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమాండ్ల విక్రమ్‌రెడ్డిలు తెలిపారు. ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందివచ్చినా తనవద్దకు వచ్చి తెలియజేయవచ్చునని సిపి తెలిపినట్లు తెలిపారు. రాత్రి సమయంలో కలెక్టరేట్ నుంచి పొన్నాల క్రాసింగ్ వరకు మహిళా ఉద్యోగుల రక్షణలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలతోపాటు ఆరోగ్యసమస్యలపై అవగాహన కల్పిస్తామని సిపి తెలిపినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు నీలకంఠమఠం నగేష్, కార్యదర్శి చెవిటి సుమన్, మహిళా ఉపాధ్యక్షురాలు విఠల్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## రెండు జిల్లాల మధ్య అభివృద్ధికి నోచుకోని కన్నారం

**అక్కన్నపేట, జనవరి 24, ప్రభాతవార్త:**
సిద్దిపేట, హనుమకొండ రెండు జిల్లాల సరిహద్దులో ఉన్న కన్నారం గ్రామాన్ని పూర్తిస్థాయిలో సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో కలపాలని గ్రామ సర్పంచ్ జిన్నె రవి కోరారు. శనివారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కన్నపేట మండలం ఏర్పడినప్పటికీ తమ గ్రామ ప్రజలు పోలీస్, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల పనులకు పాత మండలమైన వేలేరు మండలానికి వెళ్లాల్సి రావడం వల్ల వస్తోందని, గ్రామం నుంచి వేలేరు మండలానికి సుమారు 15 కిలోమీటర్ల దూరం ఉండటంతో పాటు రవాణా సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అక్కన్నపేట మండలం కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అక్కడికి శాఖలను బదిలీ చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఈ విషయంలో అధికారులు ఆలోచన చేయాలని కోరారు.